

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 21 నవంబర్ 2023 | www.navatelangana.com

కార్మిక కర్షక సమస్యలు
ఎర్రజెండాతోనే పరిష్కారం

- గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు నిర్మించడంలో అధికార పార్టీ విఫలం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రైతుల కష్టాలు తెలియ రాలేవా?
- రైతు రుణమాఫీలు చేయని ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందే
- ప్రజా సమస్యలు అసెంబ్లీలో వినిపించడానికి సీపీఎంను గెలిపించండి
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ పటాన్‌చెరు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

'ఎర్రజెండాతోనే కార్మిక కర్షక సమస్యలు పరిష్కారం అవుతాయి. మండల వ్యాప్తంగా కూరగాయలు పండ్లు నిలువ చేసుకోవడానికి గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు నిర్మించడంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విఫలం చెందారు. రైతు బిడ్డనని చెప్పుకునే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రైతుల కష్టాలు తెలియ రాలేవా? రైతు రుణమాఫీ చేయని ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందే. ప్రజా సమస్యలు అసెంబ్లీలో వినిపించడానికి సీపీఎంను గెలిపించండి' అని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, గుమ్మడిదల, కానుకుంట, అనంతారం, బొంతపల్లి పారిశ్రామిక వాడ, దోమడుగు, అన్నారం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ రుణమాఫీ చేయని మిగతా 2లో..

ప్రతి ఇంటిలో కేసీఆర్ పెద్దకొడుకు పాత్ర

- కరోనా వచ్చినా... కష్టమొచ్చినా.. మిమ్ములను వదలలేదు
- ఈటల పిట్టల కథ ఇక్కడ వినేదెవరు?
- ఇన్ని రోజులు నర్సారెడ్డి ఎక్కడ పోయారు?
- గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ రోడ్ షోలో మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ- గజ్వేల్

ప్రతి ఇంటిలో ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద కొడుకు పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ పట్టణంలో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వచ్చినా, కష్టమొచ్చినా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు తాము మిమ్ములను వదిలి పోలేదని, తొలి కరోనా కేసు గజ్వేల్‌లోనే నమోదు అయిందని గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను కాపాడుకున్నామన్నారు. అప్పుడు ఈటల రాజేందర్, నర్సారెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. కష్టకాలంలో బియ్యం, డబ్బులు పంపించేశామని, పేదలందరినీ ఆదుకున్నామన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటిలో ఏదో ఒక పథకం ద్వారా పెద్దకొడుకు పాత్ర పోషించి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటున్నారన్నారు. నిన్న మొన్న వచ్చిన నాయకులు ఓట్ల కోసం వచ్చి ఏదేదో చెబుతున్నారని, వాటిని పట్టించుకోవద్దని అన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్లో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బీమా, రైతు బంధు, పెన్షన్ మిగతా 2లో..


ప్రజలకు సకల సౌకర్యాలు

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి




నవతెలంగాణ - నిజాంపేట

'తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. 24 గంటల ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి, లాంటి పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్' అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చల్మెడ, నందిగామ, బచ్చు రాజు పల్లి, షౌకత్ పల్లి, తిప్పనగుల్ల, రజాక్ పల్లి, కె వెంకటాపూర్, గ్రామాలలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం ప్రచారం చేశారు. ప్రజలు బోనాలు, బతుకమ్మలు, పూలమాలలతో డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలతో డ్యాన్సులు చేస్తూ ఆమెకు ఘన స్వాగతం పలికారు. బంజారా మహిళలు నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 55 సంవత్సరాలు పరిపాలించి ప్రజల కనీస అవసరాలు తీర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. మూడు గంటల కరెంటు మాత్రమే సరిపోతుందని రేవంత్‌రెడ్డి చెప్పడం ఇందుకు నిదర్శనమన్నారు. కాళేశ్వరం నీటిని మిగతా 2లో..









ప్రతి ఇంటిలో కేసీఆర్ పెద్దకొడుకు పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

తదితర పథకాలను ప్రభుత్వం రాగానే రెట్టింపు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నీళ్లలేని గజ్వేల్‌ను నీటి కుండగా మార్చినట్టు మంత్రి గుర్తు చేశారు. కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులను నిర్మించి గజ్వేల్‌ను సస్యశ్యామలంగా దిద్దినట్లు తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రితో పాటు తాను, యాదవ రెడ్డి, వంటేరు ప్రతాపరెడ్డి, మాదాసు శ్రీనివాస్ అందుబాటులో ఉంటున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన సలహాలు పాటిస్తూ గజ్వేల్ అభివృద్ధిని శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెసోళ్లు బీడీ కార్మికులకు పుర్రె గుర్తు పెట్టి వారి జీవన విధానాన్ని దెబ్బ తీసినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు బీడీ కార్మికుల సంక్షేమాన్ని మరిచారన్నారు. కాంగ్రెస్, బిజెపి ఊరు పంచుకున్నట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజలు ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ మనకు అవసరం లేదని, బాయికాడ మోటార్లకు మీటర్లు బిగించే బిజెపి అవసరం లేదని, 24 గంటలు ఇచ్చే భారత రాష్ట్ర సమితి అవసరమని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మహేందర్, పార్టీ నాయకులు నర్సింగరావు, శ్రీనివాస్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక సమస్యలు ఎర్రజెండాతోనే పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పడానికి పటాన్చెరువు నుంచి తనను అసెంబ్లీకి పంపించాలని కోరారు. నియోజకవర్గంలో కనీసం కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు లేవన్నారు. వరి ధాన్యం ఆరబోసుకునే కల్లాలను నిర్మించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వని పరిశ్రమలపై గళమెత్తాలంటే... రైతుల సమస్యలపై పోరాటం చేయాలంటే సీపీఎం సుత్తె కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. స్థానిక పరిశ్రమలలో స్థానికేతరులకు అవకాశం కల్పించడానికి పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు ఏ మహేందర్‌రెడ్డి, మల్లేష్ జిల్లా కమిటీ సభ్యులు కె నాగరాజు, అజమారి మల్లేష్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, రమేష్, రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి బొజ్జ ఆశన్న, న్యూల్యాండ్ పరిశ్రమ యూనియన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, హుస్సేన్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సకల సౌకర్యాలు

(మొదటి పేజీ తరువాయి)

బచ్చురాజుపల్లి, తిప్పనగుల్ల, జడ్చర్, నార్లాపూర్ చెరువులలోకి నీరు తీసుకురావడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరల పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి అందరినీ ఇబ్బందులపాలు చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బిజ్జ సంపత్, నిజాంపేట పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇందిరా కొండల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర సేన రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, మాజీ జెడ్పిటిసి విజయలక్ష్మి, అనిత రెడ్డి, సర్పంచులు నరసింహారెడ్డి, ప్రీతి, అనూష, గాజులపల్లి నరసమ్మ, చంద్రవర్ధిని, ఎంపీటీసీ లు లహరి, బాల్రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు బజారు రంజిత్ గౌడ్, వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్, మధుసూదన్ రెడ్డి , భాస్కర రావు, సిహెచ్ నాగరాజ్, మావురం రాజు, కిష్టారెడ్డి , దయాకర్ ,అబ్దుల్ అజీజ్, సామి గౌడ్, వెంకట్ స్వామి గౌడ్, బక్కన్న గారి లింగం గౌడ్, ఎల్ రాములు, నాయని లక్ష్మణ్, మలావత్ రాజు, సూర రాములు, అక్కల దుబ్బరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్దిపేటలో కొలువుదీరనున్న దేవతామూర్తులు

- దత్తాత్రేయ స్వామి, స్ఫటిక లింగం, హేరంబగణపతి, భువనేశ్వరి అమ్మవార్ల ప్రతిష్ఠాపన
- దత్తక్షేత్రం ఆధ్వర్యంలో వారం రోజుల మహెూత్సవాలు: శ్రీపాద శర్మ
- సిద్ధిపేటకు మణిహారం త్రీడీ టెక్నాలజీ టెంపుల్: చర్విత సీఎండీ



నవ తెలంగాణ - సిద్ధిపేట

ప్రపంచంలోనే ప్రప్రథమంగా త్రీడీ రోబోటిక్ ప్రింటింగ్ టెక్నాలజీతో నిర్మించిన శ్రీపాద కార్యసిద్దేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన కార్యక్రమానికి సిద్ధమయింది. నంగునూరు మండలం క్షేత్ర రాంపూర్ లోని కల్ప వృక్ష ఛాయా శ్రీపాద శ్రీవల్లభ దత్తక్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కుప్పా శ్రీపాద శర్మ ఆధ్వర్యంలో సిద్ధిపేటలోని బూరుగుపల్లి శివారులో గల చెర్విత మెడోస్ టౌన్షిప్‌లో నిర్మించిన దేవాలయంలో మంగళవారం నుంచి వారం రోజుల పాటు ప్రతిష్ఠ మహెూత్సవాలు జరుగునున్నాయి. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి, స్ఫటిక లింగం, గురుపాదుకలు, హేరంబగణపతి, భువనేశ్వరి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు దత్తక్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కుప్పా శ్రీపాద శర్మ తెలిపారు. పంచముఖాలు కలిగి సింహవాహనుడై హేరంబ గణపతి, సాలగ్రామ లక్షణాలు కలిగి ఉన్న కృష్ణశిలతో కూడిన దత్తాత్రేయ స్వామి, సకల స్త్రీ దేవతల కలిగిన ఆదిపరాశక్తి భువనేశ్వరిగా కొలువు దీరనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ రత్న నిపుణులచే పరీక్షింపబడిన 3.5 కిలోల బరువు గల స్ఫటిక లింగం, దత్త పాదుకలు ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. మంగళవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, గణపతి హెూమం, నవగ్రహ సర్వతోభద్ర మండపారాధన, దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట నిర్వహించబడతాయని అన్నారు. దేవతామూర్తులకు ధాన్యాధివాసం, పుష్పాధివాసం, అన్నాధివాసం, ఫలాధివాసం, శయ్యాధివాసం, రాజోపచారములు నిర్వహిస్తామన్నారు. మూడవరోజు గురువారం నాడు యంత్రస్థాపనలు, విగ్రహాల ప్రతిష్ట, జయాది హెూమం, పూర్ణాహుతి ఉంటాయన్నారు. శుక్రవారం నుంచి సోమవారం వరకు 108 కమలాలతో లక్ష్మీనారాయణ హెూమం, గణపతి హెూమం, రుద్ర హెూమం, మహా లింగార్చన, సుదర్శన లక్ష్మీ ధన్వంతరి హెూమం, గణపతి, నవగ్రహ, చండీ, దత్త హెూమాలు నిర్వహించడంతోపాటు సీతారాముల కళ్యాణోత్సవాన్ని జరుపనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టాపన మహెూత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రతినిత్యం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు సూచిస్తూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

ప్రపంచంలోనే తొలి త్రీడీ టెక్నాలజీ టెంపుల్ : చర్విత సిఎండి





ప్రపంచంలోనే ప్రప్రథమంగా త్రీడీ రోబోటిక్ టెక్నాలజీతో శ్రీపాద కార్యసిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించామని చర్విత మెడోస్ సిఎండి జీడిపల్లి హరికృష్ణ తెలిపారు. దేవాలయంలోని ప్రధాన గర్భాలయం చతుర స్రాకారంగా, హేరంబగణపతి ఆలయం మోదుక ఆకా రంలోనూ, భువనేశ్వరి అమ్మవారి ఆలయం తామర మొగ్గ ఆకారంలో నిర్మించామన్నారు. నిర్మాణరంగంలో త్రీడీ రోబోటిక్ టెక్నాలజీ అత్యంత ఆధునికమైనదని పేర్కొంటూ తక్కువ సమయంలో నిర్మించగలిగే అవకాశం ఉంటుం దన్నారు. అయితే ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడ కూడా ఈ పద్ధతిలో దేవాలయాల నిర్మాణం జరుగలేదని, సిద్ధిపేటలో నిర్మించడం ప్రపంచంలోనే తొలిసారి అన్నారు. సిద్ధిపేటకు ఈ దేవాలయం మణిహారంగా మారనుందన్నారు. ప్రతిష్టాపన మహెూత్సవానికి హాజరయ్యే భక్తులకు కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేశామని సిద్ధిపేట తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు వాలంటీర్లుగా సేవలందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని చర్విత మెడోస్ సీఎండి జీడిపల్లి హరికృష్ణ తెలిపారు.

సిద్దిపేటలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరం

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్ధిపేటలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్ధిపేట యాదవ్ సదర్ ఉత్సవా కమిటీ, యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలో సదర్ సయ్యాట నిర్వహించారు. హర్యానా నుంచి దున్నలను తెప్పించి సదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్ధిపేటకు అన్ని వచ్చాయి, సదరు ఒకటి రాలేదు, ఇప్పుడు అది కూడ మన సిద్ధిపేటకు వచ్చిందన్నారు. యాదవులకు గొప్ప పండుగ సదర్ అని, ప్రతి సంవత్సరం సదర్ ఉత్సవాలను గొప్పగా నిర్వహించుకుందమన్నారు. నిర్వాహకులు పయ్యావుల ఎల్లం యాదవ్, సందిప్ యాదవ్, ఎడ్ల హరిబాబు యాదవ్‌లను మంత్రి అభినందించారు. హర్యాన రాష్టం నుంచి తెచ్చిన దున్నలతో విన్యాసం నిర్వహించారు. మొదటిసారి సిద్ధిపేటలో సదర్ సయ్యాట నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని ప్రజలు పెద్ద ఎత్తున చూడడానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు, రాజానర్సు, రవీందర్ రెడ్డి, పూర్ణిమ ఎల్లం యాదవ్, ఐలయ్య యాదవ్, మల్లయ్య యాదవ్, కనకరాజు, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

ఇచ్చిన హామీలను నెరవేర్చలే
మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-మెదక్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, ఇచ్చిన హామీలను నెరవేర్చని పరిస్థితి లేదని కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. సోమవారం మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి, చిట్యాల, జానకంపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మూసివేసిన ఎన్డిఎస్ఎల్ ఫ్యాక్టరిని తెరిపిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని, దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి వంటి ఎన్నో అంశాలను మర్చిపోయారని తెలిపారు. మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, బొజ్జ పవన్, హాఫీజ్, మహేష్, మేకల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ వైపే మైనార్టీలు

నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ వైపే ముస్లిం మైనార్టీలు ఉన్నారని బీఆర్ఎస్ సీనియర్ మైనార్టీ నాయకులు విరాసత్ అలి అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక కౌన్సిల్ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ముస్లిం మైనార్టీల ఓట్లు పడవన్నారు. బీజేపీకి ఓట్లు వేస్తే కాంగ్రెస్‌కు వేసినట్లేదన్నారు. మూడోసారి కేసీఆర్‌ని సీఎంగా గెలిపించుకునే బాధ్యత ముస్లిం మైనార్టీలకు ఉందన్నారు. నియోజకవర్గంలో బీజేపీఊసులేదని ఇతర ప్రాంతాల నుంచి తరలించి బీజేపీ నామినేషన్ పత్రం వేసిందన్నారు. కాంగ్రెస్‌కి డిపాజిట్ కూడా రాదన్నారు. గజ్వేల్‌లో సీఎం చేసిన అభివృద్ధి చూసి ప్రజలు లక్ష మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపిస్తారన్నారు.



ముస్లిం మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత



నవతెలంగాణ-మెదక్

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని హజ్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ సలీం, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ అలీ అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టలేని పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పేద ముస్లిం సోదరులను ఆదుకునేందుకు షాదీ ముబారక్, ఇమామ్‌లను గౌరవిస్తూ రూ.5 వేలు వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఖయుం, పట్టణం మైనారిటీ అధ్యక్షులు కాజా సోహెల్, కార్యదర్శి ఫారోక్, మున్సిపల్ కౌన్సిలర్ సమయుద్దిన్, కోఆప్షన్ ఉమర్ మోహియోద్దీన్, షోషల్ మీడియా కన్వీనర్ జుబేర్ అహ్మద్, అంజద్, అజ్గర్, షహీద్, ఒస్మన్, ముజీబ్, గ్యాస్, సదిక్, మొహమ్మద్, అమెర్, మోయిస్, ఖాదర్, సర్దార్, తదితరుల పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మెదక్

హవెలిఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకల్ చెక్ పోస్టు వద్ద రూ.25 లక్షల సీజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఎన్నికల వేల ప్రజలను డబ్బులు, మద్యంతో ప్రలోబాలకు గురిచేస్తారంటూ ఎన్నికల కమీషన్ జాతీయ రహదారుపై చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బస్సులను, వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎలాంటి ఆదారాలు లేని పెద్ద మొత్తంలో నగదు బయటపడుతూనే ఉంది. మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీని మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. కాగా సోమవారం సిరిసిల్లా జాలా గంభీరావ్‌పేట గ్రామానికి చెందిన కలకుంట నరెందర్ అనే వ్యక్తి హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు ఆర్టీసి బస్సులో వెతుండగా, చెక్ పోస్టులో బస్సును తనిఖీ చేయడంతో ఆ వ్యక్తి వద్ద ఎలాంటి ఆదారాలు లేని రూ.25 లక్షలు పట్టుబడ్డాయి. దాంతో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి ఆ డబ్బును సీజ్ చేసి గజ్వెల్ పోలీస్టేషన్‌లో డిపాజిట్ చేసి ఇన్‌కంట్యాక్స్ నోడల్ అధికారికి రిపోర్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పోచమ్మ రాల్, రాజపేట గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజు, దుర్గారావు, సాయ గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

నవతెలంగాణ-నార్సింగి



శేరిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎన్నికల వాతావరణం సృష్టించి విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరుగురు విద్యార్థులు నామినేషన్ వేయగా, అందులో రెండు ఓట్ల మెజారిటీతో జంగం విఘ్నేష్ గెలుపొందారు. గెలుపొందిన విఘ్నేష్‌ను డప్పు చప్పుళ్ళతో ర్యాలీగా పాఠశాల ఆవరణలో ఊరేగింపు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ జంగం చిన్న స్వామిలు మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావి భారత పాలకులు, ఓటర్లు అని అన్నారు. విద్యార్థి దశలోనే ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై వారికి వివరించామన్నారు. ఓటు వజ్రాయుధం అని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చిన్న స్వామి, ఉపాధ్యాయులు తిరుపతి, రాజు, జగన్, మాధవి, సీఆర్పి శాంతి కుమార్, ఎస్ఎంసి చైర్మన్ జంగం చిన్న స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

చేగుంటకు డిగ్రీ కాలేజీ మంజూరు చేయిస్తాం

నవతెలంగాణ-చేగుంట



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పట్టణ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయిస్తానని దుబ్బాక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని కసన్ పల్లి, చందాయిపేట, పెద్ద శివనోర్, చిన్న శివనూర్, రెడ్డిపల్లి, రెడ్డిపల్లి కాలనీ, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అన్ని గ్రామాలలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ, బోనాలు, ఆటపాటలు, డప్పు చప్పులతో చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి అసమ్మతి ఉన్నదని, గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి చేయ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తొమ్మిది గంటల ఉచిత కరెంట్ ఇచ్చిందని, ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మంచి కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో దివంగత ముత్యం రెడ్డి దుబ్బాకలో చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ ఇతర అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, మొజం బిల్, నాగరాజు, నరసింహారెడ్డి, అన్నమాంజనేయులు, మాసాయిపేట శ్రీనివాస్, కే శ్రీనివాస్, ఫకీర్ నాయక్, మోహన్ నాయక్, పంబాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-కౌడిపల్లి



నర్సాపూర్ నియోజకవర్గంలో సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విజయభేరి సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ సింగ్, ప్రముఖ నాయకుల ఆధ్వర్యంలో వేలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు విజయభేరి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆవుల రాజిరెడ్డి విజయం కోసం మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. మండలం నుంచి 6000 మంది కాంగ్రెస్ కార్యకర్తలను విజయభేరి సభకు తరలించారు. ప్రముఖ నాయకులు రమేష్, అంజా గౌడ్, పోచయ్య, అమ్మసింగ్, పిప్పలపల్లిసత్య గౌడ్, జిల్లా సెక్రెటరీ పాషా, మహమ్మద్ నగర్ ఉపసర్పంచ్ ఫారూఖల్లి, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నర్సాపూర్ సభకు బయలుదేరి వెళ్లారు



నవతెలంగాణ-కొల్చారం

నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ విజయ భేరీ భారీ భహిరంగ సభకు సోమవారం మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం ఆధ్వర్యంలో మండలంలోని పైతర, కోనాపూర్, మాందాపూర్, యెనగండ్ల, రంగంపేట, సంగాయిపేట, చిన్నఘనపూర్, వరిగుంతం, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, రాంపూర్, కిష్టాపూర్, అంసానిపల్లి, కొంగోడ్, జలాల్పూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. అనంతరం మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందని ఆ దిశగా కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. ఏదేమైనా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, సాయిబాబా, పైతర గ్రామ అద్యక్షుడు యాదవ రెడ్డి, మాడబోయిన మల్లేశం, వీరా రెడ్డి, మరెళ్లి అనిల్, కుమ్మరి భూమయ్య, అంతయ్య, కార్తికరాజు, శేఖర్, శివకుమార్, ఇబ్రహీం, ప్రభాకర్, పుట్టి శివ, అస్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి చూసి ఓట్లేసి సీఎం కేసీఆర్‌ను మూడో సారి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మనోహరాబాద్ మండలంలోని కాళ్ళాకల్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెల్లి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిరిగి మూడో సారి లక్షలకు పైగా మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ గెలిస్తేనే రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలుగా జరగని నియోజకవర్గ అభివృద్ధిని కేవలం పది సంవత్సరాలలోనే చేసి చూపించారని ఆయనతోనే రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, యూత్ మండల నాయకులు వర్గంటి రాహుల్‌రెడ్డి, ఇర్ఫాన్‌తో పాటు పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ2 లక్షల రుణమాఫీ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు మంజుల, బూరుగుపల్లి ఎంపిటిసి అర్చన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మెగా డీఎస్సీ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లెంక రాజు, సిద్దా గౌడ్, డాక్టర్ రాములు, శ్రీనివాస్ గౌడ్, వెంకట్, బొగ్గుల నర్సింలు, బాలరాజ్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ పాలన

నవతెలంగాణ-చేగుంట



రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం రాబోతుందని చందాయిపేట సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు అన్నారు. సోమవారం హైదరాబాద్ కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో చందాయిపేట 9వ వార్డు సభ్యులు బీజేపీ మహిళా మోర్చా మండల కార్యదర్శి రమ్య రవి బీజేపీ పార్టీలో అరుదైన గౌరవం దక్కకపోవడంతో రాజీనామా చేసి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితోపాటు గ్రామ యూత్ సభ్యులు 20 మంది చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమను ఆకర్షితులను చేశాయన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి

రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఇంకా అభివృద్ధి జరగాల్సి ఉందని అది కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి తెలిపారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారితో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లేసి లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నదాల శ్రీనివాస్, ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవెందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, సర్గల శ్రీనివాస్, మండల మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్, శ్రీధర్‌చారి, ఏర్పుల లక్ష్మన్, సిందె చంద్రం, సత్తార్, చంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎన్నికల ముందు, తర్వాత ఉండేది హరీశన్ననే



నవతెలంగాణ-చిన్నకోడూరు

సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్నికల ముందు, తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకుడు మంత్రి హరీశ్‌రావు ఒక్కరేనని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల, గోనెపల్లి గ్రామాలలో హరీశ్‌రావు పక్షాన సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన నాయకులు మంత్రి హరీశ్‌రావు అని, ఇతర పార్టీల అభ్యర్థులు ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారన్నారు. అధికారంలోకి రాగానే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు, ప్రభుత్వ సీలింగ్ భూములకు పట్టాలు ఇచ్చి రైతులను ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్ పర్సన్ కొండం వనిత, బీఆర్ఎస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆకుల సుశీల, డిసిసిబి డైరెక్టర్ రామచంద్రం, గ్రామ సర్పంచ్లు జేరిపోతుల శ్రీనివాస్, స్వరూప ఎల్లాగౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, పిఏసిఎస్ చైర్మన్లు సదానందం, కనకరాజు, ఎంపిటిసి బండి పద్మ మల్లేశం, సీనియర్ నాయకుడు ముక్కిస సత్యనారాయణ రెడ్డి, మహిళా నేతలు సరోజన, శివ్వమ్మ, కనకవ్వ పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయండి



నవతెలంగాణ-తొగుట: దుబ్బాక గడ్డ మీద బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీఆర్ఎస్‌కి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈనెల 21న మధ్యాహ్నం 1 గంటలకు దౌల్తాబాద్‌లో జరిగే రోడ్ షో కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొంటారన్నారు. తొగుట మండలం నుంచి, ఇతర ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున యువకులు బైక్ ర్యాలీతో దౌల్తాబాద్‌కు తరలిరావాలన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాలమకుల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల రాగానే ఇతర పార్టీల నాయకులు వచ్చి మాయ మాటలు చెప్పి ఓటు వేయించుకొని వెళ్తారని అలాంటి వారిని నమ్మకుండా నిజంగా అభివృద్ధి చేసిన పార్టీలకు ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావుకు లక్ష యాభై వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, సర్పంచ్ కుమార్, ఎంపీటీసీ తులసి, ఉప సర్పంచ్ ఓజల్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య వేముల వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, సొసైటీ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, నాయకులు గోవిందారం రవి, వేణు చక్రవర్తి, వేల్పుల అయిలయ్య, దుంబాల శ్రీనివాస్, శామంతుల కనకరాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్, రంగు రమేష్ గౌడ్, బయ్యారం దామోదర్,కాయిత రాములు, శిలే ప్రశాంత్, సుండు పరశురాములు, మహిళా నాయకురాలు పద్మ, రాములమ్మ, గంగవ్వ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు మంత్రి హరీశ్‌రావు



- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

నవతెలంగాణ-సిద్దిపేట: సిద్దిపేటను అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటున్న మంత్రి హరీశ్‌రావుకు మన ఓటు వేద్దామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ప్రజలను కోరారు. పట్టణంలోని 3, 21వ వార్డులో రంగాధంపల్లి, కేసీఆర్‌నగర్, దక్కలి కాలనీలో కౌన్సిలర్లు వంగ రేణుక, తిరుమల్ రెడ్డి, నజియా తబస్సుమ్ అత్తర్ పటేల్‌తో కలిసి పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుకే ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించుకుందామన్నారు.

అభివృద్ధికి పనిచేసే నాయకుడికి ఓటెయ్యండి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్: అభివృద్ధిని చూసి పనిచేసే నాయకుడికి ఓటు వెయ్యాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడుక గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా సూడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీ దేవి రామచంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశం మొత్తం గర్వించే విధంగా చింతమడకను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. చింతమడక గ్రామం దేశానికి ఒక ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో హరీశ్‌రావును గెలిపించాలన్నారు.. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య వైస్ ఎంపీపీ యాదయ్య సర్పంచ్ బైరి హంసకేతన్ రెడ్డి, ఎంపిటిసి జ్యోతి దేవేందర్, ఉపసర్పంచ్ మోత్కు రవి పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్రజల సంక్షేమ ప్రభుత్వం



నవతెలంగాణ-మర్కుక్: బీఆర్ఎస్ ప్రజల సంక్షేమ ప్రభుత్వమని, సబ్బండ వర్గాల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని చేబర్తి సర్పంచ్ అశోక్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో సోమవారం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలోని గడపగడపకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని ఎన్నికలలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీలు కొత్త ఎత్తుగడలు వేస్తూ కేసీఆర్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలే చేస్తున్నారన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి సిఎం చేయాలన్నారు.

గజ్వేల్‌లో త్రిముఖ పోటీ







- మూడోసారి విజయంపై కేసీఆర్‌కు ధీమా
- విజయం నా వైపే ఉంటుందంటున్న నర్సారెడ్డి
- కేసీఆర్‌ను ఇరుకున పెడతానంటున్న ఈటల రాజేందర్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఓటర్లు రాజకీయ చైతన్యవంతులు. ప్రత్యర్థుల మధ్య ద్విముఖ, త్రిముఖ, పోటీ ఏర్పడిన ఎన్నికల్లో గతంలో గజ్వేల్ ఓటర్లు ఇచ్చిన తీర్పు విశేషమైనది. పార్టీల ప్రత్యర్థుల మధ్య పోటీ ప్రతిసారి ఉత్కంఠగా మారిన గజ్వేల్ లో గెలిచిన అభ్యర్థి పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ఇప్పటివరకు ఉన్న సెంటిమెంట్ ద్విముఖ , త్రిముఖ పోటీ ఏర్పడినప్పుడు కూడా గజ్వేల్ ఓటర్ తీర్పు సెంటిమెంటును నిజం చేసింది. 1994, 2009, 2014లో త్రిముఖ పోటీ మరింత ఉత్కంఠ కు దారితీయగా ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొంది. సభలు సమావేశాలు విజయవంతం కావడం ప్రధాన ప్రత్యర్థులకు ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించడం గెలుపు తనదేనని ధీమా కలిగించినా చివరకు ఫలితం మాత్రం ఉత్కంఠకు దారి తీయడం గమనార్హం. ఈసారి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా, ఈటల రాజేందర్ బిజెపి అభ్యర్థిగా, తుమ్ముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా ముగ్గురు మధ్య పోటీ నెలకొనడం తో గజ్వేల్ ఓటర్ తీర్పు ఎలా ఉంటుందనేది చర్చనీయాంశంగా మారింది.

గజ్వేల్ లో ఈసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. 2014, 2018 లో రెండుసార్లు పోటీ చేసి గెలిచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కేసీఆర్ మరోసారి గెలిచి హట్రిక్ సాధించాలని బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇదివరకు 2009లో నర్సారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ గజ్వేల్ నుండి తొలిసారిగా పోటీ చేస్తున్నారు. ప్రతిసారి గజ్వేల్ నుండి గెలిచిన అభ్యర్థి పార్టీ అధికారంలోకి రావడం తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా జరిగిన రెండు సార్లు ఎన్నికల్లో టిఆర్ఎస్ నుండి కేసీఆర్ గెలుపొంది అధికారం చేపట్టారు. మూడోసారి కూడా ఇదే సెంటిమెంట్ పండుతుందని స్థానికులు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఈసారి బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ ఏర్పడడం గమనార్హం. ఇంకా పలువురు పోటీలో ఉన్నా వీరు ముగ్గురు మధ్య ప్రధాన పోటీ ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

గతంలో సైతం గజ్వేల్‌లో ఉత్కంఠ

1994 లో ముక్కోణం పోటీ ఏర్పడింది. టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ విజయరామారావు, కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ జే గీతారెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా బి సంజీవరావు పోటీలో నిలిచారు. టీడీపీ తిరుగుబాటు అభ్యర్థిగా పోటీలో నిలిచిన సంజీవరావుకు ఆ పార్టీ స్థానిక ముఖ్య నాయకులు అంతా మద్దతు చేయడంతో సభలు, సమావేశాలు విజయవంతంగా జరిగి గెలుపు తథ్యం అనే ధీమా ఆ వర్గంలో ఏర్పడింది. చివరికి విజయ మాత్రం టీడీపీ అభ్యర్థి విజయరామరావును వరించింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా తూముకుంట నర్సారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా వంటేరు ప్రతాపరెడ్డి, ప్రజారాజ్యం అభ్యర్థిగా జి ఎలక్షన్ రెడ్డి పోటీలో నిలిచారు. ఈ ముక్కోణం పోటీలో ఎలక్షన్ రెడ్డి టీడీపీ తిరుగుబాటు అభ్యర్థిగా పోటీ చేశారు. బిజెపి ఇతర పార్టీలు మద్దతిచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి విజయం పొందారు. 2014లో కొత్త రాష్ట్ర ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ కాంగ్రెస్ అభ్యర్థి గా నర్సారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా వంటేరు ప్రతాపరెడ్డి పోటీ చేశారు. ఈ త్రిముఖ పోటీ కూడా ఉత్కంఠకు దారితీయగా కేసీఆర్ గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో అభ్యర్థిగా కేసీఆర్, కాంగ్రెస్ అభ్యర్థిగా వంటేరు ప్రతాపరెడ్డి పోటీలో నిలువగా కేసీఆర్ విజయం పొందారు. వరుసగా 2009, 2014, 2018లో రెండు సార్లు టీడీపీ, ఒక సారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి మూడు సార్లు ఓటమి పాలయ్యారు. నర్సారెడ్డి రెండు సార్లు పోటీ చేసి 2009 లో గెలిచి 2014 ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి రెండు సార్లు పోటీ చేసి రెండుసార్లు గజ్వేల్ నుండి గెలుపొంది చరిత్ర సృష్టించారు. ఈసారి బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి .



సంక్షేమ పథకాలపై కేసీఆర్ గెలుపు ధీమా

సీఎం కేసీఆర్ మూడోసారి గెలుపు తో హట్రిక్ సాదించేందుకు గట్టిపట్టుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు ప్రత్యేక ఇన్చార్జిలను నియమించింది. నలుగురు తో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. సమన్వయ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డిలు ఉన్నారు. ఇంకా మాజీ ఎమ్మెల్సీ పాతూరు సుధాకర్ రెడ్డి గజ్వేల్ మున్సిపల్ ఇన్చార్జిగా, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి మనోహరాబాద్ మండల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. రాధాకృష్ణ శర్మ, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు ఎన్సీ రాజమౌళి, రవీందర్ గౌడ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు జహంగీర్, శ్రీనివాస్, లక్కీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి , డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, దేవి రవీందర్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళు తున్నారు భూ నిర్వాసితులకు భరోసా కల్పిస్తూ పూర్తి స్థాయి ప్యాకేజీలు అందించడం వారికి తగిన ఉపాధి కల్పించడం లాంటి సౌకర్యాలు సమకూర్చనున్నట్లు చెబుతున్నారు


కొత్తగా గజ్వేల్ అసెంబ్లీ బరిలో ఈటెల

అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందించడంతో పాటు అనగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానంటూ ఈటల రాజేందర్ ప్రజల్లోకి వెళున్నారు. అధికార పార్టీ బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ ల నుండి యువత, బీసీ వర్గాలతో పాటు అసమ్మతి నాయకులను తమ వైపు తిప్పుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వం వల్ల పేదలకు ఉచిత బియ్యం పంపిణీ, గ్రామపంచాయతీలకు నిధులు సమకూర్చుతుందని, అంతర్జాతీయంగా దేశం అన్ని రంగాల్లో ముందు నిలిచిందని స్థానిక నియోజకవర్గం తో పాటు రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం ఉంటుందని ప్రజల్లో చెప్తున్నా రు. ఆయన వెంట మాజీ మున్సి పల్ చైర్మన్ గాడి పల్లిభాస్కర్, కప్పర ప్రసాద్ రావు, ఎల్లు రావింరెడ్డి, టేకులపల్లి రామిరెడ్డి తదితరులు ప్రచార నిర్వహణ బాధితులు నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు: అభ్యర్థి నర్సారెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని, పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి పనిచేస్తుందని ఆ పార్టీ గజ్వేల్ అభ్యర్థి తుమ్ముకుంట నర్సా రెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. ఇందిరమ్మ పాలన దళితులను ఎంతో ఆదుకొందని అనివర్గాలకు ఆమోదయోగ్యమైన పాలనందించి కాంగ్రెస్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతుందని చెప్తున్నారు. నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులంతా నర్సారెడ్డి వైపు ఉండి ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఎం



- సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఎంని గెలిపించాలని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి కోరారు. సోమవారం దూల్మిట్ట మండలం లోని లింగాపూర్, జాలపెల్లి, దూల్మిట్ట, తొర్నాల, బెక్కల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో కనకారెడ్డి మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా నియోజకవర్గాన్ని అత్యంత వెనుకబాటుకు గురి చేశారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారాలు వేసిందని, ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పోటు శక్తులకు అప్పగించి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో సీపీఎంని గెలిపించి శాసనసభకు ప్రశ్నించే గొంతుకను పంపించాలని అప్పుడే నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో సహితం అలుపెరుగని పోరాటం నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, ఆలేటి యాదగిరి, తిప్పారపు శ్రీనివాస్,దాసరి ప్రశాంత్,జిల్లా నాయకులు తాటికొండ రవి ,సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, సిపిఎం దూల్మిట్ట మండలం కమిటీ సభ్యుడుసుద్దాల భాస్కర్, దూలిమిట్ట జాలపెల్లి లింగాపురం గ్రామాల అమాలీ యూనియన్ నాయకులు పోతురాజు సిద్దులు, సత్యనారాయణ,రాజేందర్, ప్రసాద్రమేష్, కాశి రాములు, భవన నిర్మాణ యూనియన్ నాయకులు బాలయ్య, కనక స్వామి, రాజు, పోతురాజు వీరయ్య, కిష్టయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు అందాల రంజిత్ రెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు అవకాశవాదులు

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు అవకాశవాదులని, ప్రజా సమస్యలపై గొంతు వినిపించే నాయకున్ని అసెంబ్లీకి పంపాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో సోమవారం సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసే సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు తమ ప్రయోజనాల కోసం ఏదైనా చేస్తారని, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోరన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే భూ కబ్జాలపై పెట్టిన శ్రద్ధ, అభివృద్ధిపై పెట్టలేదని, రెండు దఫాలుగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, నాయకులు దాసరి ప్రశాంత్, చుంచు విజేందర్, మేడిపల్లి చందు, ఆముదాల రంజిత్ రెడ్డి, స్వర్గం శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీజీ కళాశాలను కాపాడండి



- ఎమ్మెల్యే మాణిక్యరావుకు విద్యార్థుల విజ్ఞప్తి

నవతెలంగాణ-జహీరాబాద్: నెల్కల్ మండలంలోని మిర్జా పూర్‌బీ గ్రామ పరిధిలో గల ఉస్మానియా పీజీ కళాశాలలో కోర్సులను తగ్గించి కళాశాలను ఎత్తివేసేందుకు చేస్తున్న కుట్రను విరమించుకోవాలని కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఎన్నికల క్యాంపు కార్యాలయం వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కిరణ్, నరసింహులు, రాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ కళాశాల ను ఎత్తివేసేందుకు ప్రణాళిక రూపొందించుకుందని ఆరోపించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక విద్యార్థికి కూడా అడ్మిషన్ ఇవ్వకుండా ఇక్కడ అడ్మి షన్ తీసుకున్నటువంటి విద్యార్థులను ఇతర ప్రైవేట్ కళాశాలలకు తరలిస్తూ కళాశాలను ఎత్తివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు 1984లో నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ కళాశాలను స్థాపించారన్నారు. ప్రస్తుతం 56 ఎకరాల విస్తీర్ణంలో గల ఈ కళాశాల నందు ఇప్పటివరకు కెమిస్ట్రీ ఆర్గానిక్ ఫైబ్రరీ రెండు కోర్సులు ఉండేవి ఆర్గానిక్ కోర్సులు ఎత్తివేయడంతో ఇక్కడ విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోలేకపోతున్నారని అన్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ కళాశాలలో కేవలం అబ్బాయిలకు మాత్రమే చదువుకునేందుకు పర్మిషన్ ఉండడంతో అమ్మాయిలు ఇక్కడ అడ్మిషన్లు తీసుకోలేకపోతున్నారని అన్నారు. కళాశాలలో రద్దు చేసినటువంటి కోర్సులను పునప్రారంభించి కో ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యను అదిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.

గీతంలో అధ్యాపక వికాస కార్యక్రమం ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఎండీసీ జీఎం చౌరాసియా



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో 'ఐఓటీ అప్లికేషన్లలో వీఎల్ఎస్ఐ కోసం అవకాశాలు, సవాళ్లు' అనే అంశంపై నిర్వహిస్తున్న ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ)ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ)లోని శిక్షణ, లెర్నింగ్ (ఏటీఏఎల్) అకాడమీ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) జనరల్ మేనేజర్ (పరిశోధన- అభివృద్ధి) ఎస్.కె.చౌరిసాయా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యార్థులకు ఫలవంతమైన విద్యను అందించడంలో పరిజ్ఞానం ఉన్న అధ్యాసకుల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన నొక్కిచెప్పారు. దేశంలోనే అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తి చేసే ఎన్ఎండీసీ పర్యావరణ అనుకూల మైనింగ్ పద్ధతులకు కట్టుబడి ఉందన్నారు. గత ఏడాది 42 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఉత్పత్తి చేసిన తమ సంస్థ 2030 నాటికి 300 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు చెప్పారు. ఆస్ట్రేలియాలోని లెగసీ గోల్డ్ మైన్స్ తో కలిసి బంగారు ఖనిజం వెలికితీతతో పాటు మధ్యప్రదేశ్ లోని పన్నాలోని పూర్తి యాంత్రికశక్తితో తవ్వే వజ్రాల గనిని కూడా ప్రారంభించినట్టు చెప్పారు. ఖనిజాల నెలికితీతలో పర్యావరణ సుస్థిరత ప్రాముఖ్యత, ఐనోటీ, కృత్రిమ మేధ వంటి స్మార్ట్ టెక్నాలజీల అవసరం, తక్కువ ప్రయత్నంతో గరిష్ట ఉత్పత్తి సాధించవలసిన అవసరాలను చౌరాసియా వివరించారు.గీతం కోర్-ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, గీతం- ఎన్ ఎండీసీల మధ్య సహకారాన్ని అభిలషించడంతో పాటు ఈ ఎఫ్‌డీపీ ఒక ప్రధాన జాతీయ సదస్సుగా పరిణామం చెందుతుందని ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి పరిశ్రమలో వీఎల్ఎస్ఐ, ఐవోటీలకు ఉన్న డిమాండ్, ఈ ఐదురోజుల ఎఫ్‌డీపీ నుంచి ఇందులో పాల్గొనేవారు పొందే ప్రయోజనాలను వివరించారు.లవ్లీ ప్రొఫెషన్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ సుమన్ లతా త్రిపాఠీ 'వీఎల్ఎస్ఐ ఇన్ ఐవోటీ' అనే అంశంపె గీతం మానస్తత్వశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ దుర్గేష్ నందినీ 'సమయపాలన, ఒత్తిని అధిగమించడం' అనే అంశంపై ప్రసంగించారు. ఈ ఎఫ్‌డీపీ ద్వారా సాంకేతిక పురోగతికి గల అవకాశాల గురించి కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ కె.మంజునాథాచారి వివరించారు. నవంబర్ 25 వరకు ఈ ఎఫ్‌డీపీ కొనసాగుతుందని తెలిపారు.

శేరిపల్లిలో జోరుగా వడ్ల కొనుగోలు





నవతెలంగాణ - నార్సింగి: మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు దాదాపు 11,887 సంచులు కొనుగోలు చేయడం జరిగిందని, దాదాపు 119 మంది రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఐకేపీ ఇంచార్జీ రామచంద్రం యాదవ్ తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 87 మంది రైతులకు సంబంధించిన వివరాలు ట్యాబ్ లో ఎంట్రీ చేయడం జరిగిందని వారి ఖాతాలో రెండు మూడు రోజుల్లో డబ్బు జమ అవుతాయని, మిగతా రైతుల వడ్లు లారిల లో నుంచి ఖాళీ కాకపోవడం తో నమోదు జరగలేదని, ఖాళీ అయిన వెంటనే వారి వడ్ల వివరాలు కూడా త్వరలో ట్యాబ్లో ఎంట్రీ చేసి వారి డబ్బులు కూడా వారి ఖాతాలలో జమ అయ్యేట్లు చేస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కుంటున్నామని మరో 10 వేల సంచుల వరకు ధాన్యం ఉంతుందని, వాటిని కూడా త్వరలోనే కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐకెపి విఓఏ ఇంచార్జ్ రామచంద్రం యాదవ్, రైతులు కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

మీకు తెలుసా !



ఉప ముఖ్యమంత్రిగా దామోదర రాజనరసింహ

అందోల్ నియోజకవర్గం ఏర్పడి నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పదిసార్లు విజయం సాధించారు. టీడీపీ తరఫున నాలుగుసార్లు అభ్యర్థులు గెలిచారు. రెండుసార్లు టీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. 1957లో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. సి.రాజనరసింహ మూడుసార్లు, సి.దామోదర రాజనరసింహ మూడుసార్లు, బాబూమోహన్ రెండుసార్లు టీడీపీ నుంచి, ఒకసారి టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి సేవలందించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన దామోదర రాజనర్సింహ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఈయన తండ్రి రాజనరసింహ కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహారావు, టి.అంజయ్య మంత్రివర్గాల్లో పని చేశారు.

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం ప్రభుత్వా ఆసుపత్రిలోని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు, 16వ వారం పూర్తి చేసుకున్నారు, హాస్పటల్లో ఉన్న బాలింతలకు వారితో పాటు వచ్చే వారి బంధువులు, ఆసుపత్రి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఎంకే యువసేన నాయకులు మధు, శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధియే అండగా నిలుస్తుంది



నవతెలంగాణ-కొండపాక

నియోజకవర్గంలోని అభివృద్ధియే సీఎం కేసీఆర్‌కు అండగా నిలుస్తుందని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. సోమవారం రోజున కుక్కునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామంలో స్థానిక సర్పంచ్ కర్రే లక్ష్మి రాజయ్య, ఎంపీటీసీ హరిత సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల భద్రప్పతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే కేసీఆర్‌ను గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ , బీజేపీని నమ్ముకుంటే అదో గతి అవుతుందన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్ చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు చరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, ఇరసాల కరుణాకర్, ఈశ్వరప్ప, రాములు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ మాటలను నమ్మకండి



నవతెలంగాణ-గజ్వేల్

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16 వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ గజ్వేల్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మోసం మాటలు చెబుతున్నారని సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే బీజేపీ కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి గెలుపే లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల భరత్ తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18వ వార్డులో కాంగ్రెస్ ఆరు హామీల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్ పలువురున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి విజయ్ పాల్‌రెడ్డి, ఓబిసి మోర్చ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ కార్యదర్శి వేముల శ్రావణ్, బీజేవైఎం అక్కన్నపెట్ మండల ప్రెసిడెంట్ కొయ్యడ కార్తిక్ తమ అనుచరులకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి సతీష్ కుమార్‌తోనే సాధ్యమని రెండు పర్యాయాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. మూడోసారి భారీ మెజారిటీతో ఆయనను గెలిపించుకోవాలని మద్దతుగా పార్టీలోకి చేరామని వెల్లడించారు.

సీఎం కేసీఆర్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17 వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చోటు లేదని, ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. గజ్వేల్ అభివృద్ధి చెందిందంటే కేసీఆర్ కృషి ఎంతో ఉందని ప్రజలకు గమనించాలన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లి భూమయ్య సోమవారం బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికైనట్లు దుబ్బాక వైస్ ఎంపీపీ అస్క రవి, మాజీ జెడ్పిటిసి అబ్బుల రాజలింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా భూమయ్యకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని గజ్వేల్ ఎంపీ పీ అమరావతి శ్యామ్ మనోహర్ అన్నారు. సోమవారం మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడు తూ గజ్వేల్ మండలంలో మూడోసారి కేసీఆర్ కు భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఇంటింటికి తిరిగి తెలం గాణ సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఉంద న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుంచి పోటీ చేయడంతో నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బురాన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ పల్లె మీనా రామస్వామి గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసీ భారీ మెజారీటితో గెలిపించాలని కోరారు.

సీఎం పర్యటనతో దుబ్బాకలో బీఆర్ఎస్ బంపర్ మెజార్టీ

- చేనేత, బీడీ కార్మికుల నడ్డి విరిచిన కేంద్రం
- 26న జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం
- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-దుబ్బాక

ఈనెల 26న దుబ్బాకలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో దుబ్బాక పట్టణంలోని పలు చోట్ల సభకు అనువైన స్థలాలను మంత్రి పరిశీలించి దుంపలపల్లి రోడ్డులో గల స్థలాన్ని ఖరారు చేశారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మేలు చేసే స్థితిలో బీజేపీ లేదని అందుకే రాష్ట్రస్థాయి నాయకులందరూ ఆ పార్టీని వీడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీల హామీలు నీటి మీద రాతలని, డకౌట్ లేదంటే ఒకటో రెండో సీట్లు తప్ప బీజేపీ గెలవబోయేది లేదన్నారు. సీఎం కేసీఆర్ పర్యటనతో దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి బంపర్ మెజారిటీ వస్తుందన్నారు. బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఇంచార్జ్ గుండు భూపేష్, కౌన్సిలర్ ఆస యాదగిరి,కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, మున్సిపల్ యువజన అధ్యక్షులు దొమ్మాట భూపాల్, నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, బండి రాజు, ఎల్లారెడ్డి, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రాంప్రసాద్ గౌడ్, పండు పలువురున్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కొండపాక

ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎంపీటీసీ యాదగిరి, మాజీ సర్పంచ్ దామశంకర్ మండల నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి సీఎం కేసీఆర్ తెలంగాణలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కేసీఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిగా చేయుటకు తామంతా బీఆర్ఎస్ వైపు ఉండి కారు గుర్తుకు ఓటు వేస్తామన్నారు. సోమవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో వారు బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వార్డు సభ్యులు వల్లంగళ్ళ రాజేష్, పెద్దోల శేఖర్, వల్లంగళ్ల కనకయ్య, పెద్ద సాయి గారి పరమేశ్వర్, వల్లంగళ్ళ అనిల్, వల్లంగళ్ల స్వామి దాన్, వల్లం గళ్ళ అనిల్ కుమార్, తోళ్ల మల్లయ్య, రామ సాగరం, నర్సింలు, రాగపురం శివ, తోళ్ల కర్ణాకర్, రాజమళి, ప్రవీణ్, తోళ్ల సంజీవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరుపు భూమి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనంతల నరేందర్, నాయకులు అంబటి భానుచందర్ గౌడ్ గొట్టే ఐలయ్య ఉన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని మద్దూరు ఎంపీపీ బద్దిపడగా కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ధూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్‌తండా, చర్చితండా, పంతులు తండా, బండకింది తండా, గ్రామాలలో బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నయని ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారోజు శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్ నాయక్, గ్రామ సర్పంచ్ శివలాల్ నాయక్, ఉప సర్పంచ్ సరోజ రవి నాయక్, వార్డ్ సభ్యులు భీమా, నరేష్, హరిలాల్, సంగీత భాస్కర్, రమేష్ నాయక్, బీఆర్ఎస్ యూత్ మండల నాయకులు మంతెన భరత్ రెడ్డి, శ్రీకాంత్, పాకాల కిరణ్ కుమార్, ఎర్ర సాయి కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్



నవతెలంగాణ-దుబ్బాక

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపిన తెలంగాణ అభివృద్ధి ప్రధాత, సీఎం కేసీఆర్ సర్కార్‌కు అండగా నిలుద్దామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ కోరారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 17 వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లంతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పల్లా నీలిమ ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ-మద్దూరు

జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పల్లా నీలిమ సోమవారం మద్దూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు గత ప్రభుత్వ పాలనను, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను చూసి ఓటు వేయాలన్నారు బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ కాజా ఆరిఫ్, మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దామర మల్లేశం, నాయకులు బూరుగు నర్సింలు, రాచకొండ సాయిలు, బోయిని మనోహర్, కో ఆప్షన్ మెంబర్ ఎండి సిద్ధిక్, పిడిశెట్టి గౌరీషా, పాల్గొన్నారు.

చదవడంతో పఠనాశక్తి వృద్ధి



నవతెలంగాణ-వర్గల్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని మహాత్మా జ్యోతి బా ఫూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ పావని, లైబ్రరీ ఇంచార్జ్ సృజన, లైబ్రరీ కమిటీ మెంబెర్స్ శాలిని, సోని వీణ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. భాస్కర్ రావు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రారంభమైన 2015 నుంచి ఇప్పటి వరకు గ్రంథాలయంలో ఉన్న 18000 పుస్తకాల్ని, 14 రకాల మాగజిన్స్, 16 రకాల దినపత్రికలను ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. పుస్తక ప్రదర్శనకు స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోవింద రావు, అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

మద్యానికి బానిసై మానసిక అనారోగ్యంతో బాధపడుతూ పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొత్తింటి స్వామి (38) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. గత కొద్ది కాలం నుంచి స్వామి మద్యానికి అలవాటుపడి మానసికంగా అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్నారు. మద్యం మత్తులోనే శనివారం పురుగుల మందు సేవించాడు. వెంటనే ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అతడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం స్వామి మృతి చెందారు. మృతుడి భార్య శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకే నా జీవితం అంకితం



నవతెలంగాణ-కొమురవెల్లి

జనగామ నియోజకవర్గ ప్రజలకే నా జీవితం అంకితం ఇస్తానని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తపాసుపల్లి, గురువన్నపేట, పోసాన్పల్లి, అయినాపూర్, కిష్టంపేట గౌరయపల్లి, మర్రిముచ్చాల గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగనే పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీనవర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ్ రావు, రామగళ్ళ పరమేశ్వర్, ఆగం రెడ్డి, ఎంపీటీసీలు కొయ్యడ రాజమణి శ్రీనివాస్, లింగంపల్లి కవిత కనకరాజు, మహదేవుని శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి గుడిసె దగ్ధం



నవతెలంగాణ-దుబ్బాక

గ్యాస్ సిలిండర్ పేలి గుడిసె దగ్ధమైన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13 వ వార్డులో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే వార్డుకు చెందిన చెక్కపల్లి రాజు కూలి పని చేసుకుంటూ భార్య సౌందర్య ముగ్గురు పిల్లలతో కలిసి గుడిసెలో నివసిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న రూ.2 లక్షల నగదు, పలు విలువైన సామాగ్రి, సర్టిఫికెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనస్థలికి చేరుకుని మంటల్ని అర్పివేశారు. దుబ్బాక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి పంచనామ జరిపి సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఘటన స్థలికి చేరుకుని బాధితులను ఓదార్చారు. తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేశారు.

నవతెలంగాణ

సంగారెడ్డి

7

మంగళవారం | 21.11.2023 | www.navatelangana.com



23న జహీరాబాద్ బంద్

- చెరకు రైతుల సమావేశంలో నిర్ణయం
- సామాజిక, వర్తక సంఘాలు సహకరించాల్సినదిగా విజ్ఞప్తి

నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 23న జహీరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సీఎం కేసీఆర్ బహిరంగ సభను నిరసనగా.. జహీరాబాద్ బంద్‌కు పిలుపుని స్తున్నట్టు సామాజిక ఉద్యమకారులు రైతు నాయకులు ఢిల్లీ వసంత్, రాములు యాదవ్, కొండల్ రెడ్డిలు తెలిపారు. స్థానిక ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ ఎదుట సోమవారం చెరకు రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి.. ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చక్కర కమిషనరేట్ తీసుకొచ్చిన డైవర్షన్‌ను వ్యతిరేకిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. జహీరాబాద్‌కు సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో.. కర్మాగారాన్ని తెరిపించడం, బకాయిల చెల్లింపు, గిట్టుబాటు ధర, ట్రాన్స్పోర్ట్ సబ్సిడీ ప్రకటన, రాష్ట్రస్థాయి అడ్వైజర్ కౌన్సిల్ ఏర్పాటు, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు. ఒప్పందం, సహకార రంగ అభివృద్ధికి సహకరించాలని బహిరంగ డిమాండ్‌లు చేశారు. నేడు(మంగళవారం) నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులతో మరో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రాత్రికి పట్టణంలోని సామాజిక, వర్తక, వాణిజ్య, సంఘాలతో సమావేశమై వారి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల మద్దతు - సహకారం కోరుతామన్నారు. సమస్య పరిష్కరం అయ్యేవరకు కర్మాగారం ఎదుట నిరవధిక బైటాయింపు కొనసాగిస్తామన్నారు. మధ్యాహ్నం వంటావార్పుతో కర్మాగారం ఎదుట భోజనాలు కూడా చేస్తామన్నారు. ఈ సమావేశంలో నర్సింహారెడ్డి, మొగుడంపల్లి ఆశప్ప, జలాలుద్దీన్, జగన్నాథ్ రెడ్డి, తిప్పారెడ్డి, కార్మిక నేత జగదీష్, వెంకట్‌రెడ్డి, దూలయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను వీడిన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపాల్టీ బీఆర్ఎస్ మున్సిపల్ కో అప్షన్ మెంబర్, న్యాయవాది, బృందావన్ కాలనీ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్ ముదిరాజ్ బీఆర్ఎస్‌ను వీడారు. జోగిపేటలోని బృందావన్ కాలనీలో గల ఆయన స్వగృహంలో సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి సీఎం దామోదర రాజనర్సింహ సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. జోగిపేట ఉప సర్పంచ్‌గా, మున్సిపల్‌గా కౌన్సిలర్‌గా గతంలో పనిచేశారు. ప్రస్తుతం మున్సిపల్ కో అప్షన్ సభ్యుడిగా, జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ.. అల్లె శ్రీకాంత్ కాంగ్రెస్‌లో చేరడం శుభపరిణామన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం అల్లె శ్రీకాంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో తగిన గౌరవం, గుర్తింపు లేకపోవడంతోనే తాను పార్టీని మారానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్‌గౌడ్, చిట్టిబాబు, రంగ సురేష్, డకురి శంకర్, కోరబోయిన నాగరాజ్, దుర్గేష్, చందర్, హరికృష్ణాగౌడ్, నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, మధు, రాజశేఖర్, రాజు, కొత్త శీను, దత్తు, సుధీర్ అనిల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మహిపాల్‌రెడ్డికి యాదవసంఘం ఏకగ్రీవ మద్దతు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి స్థానిక యాదవసంఘం ఏకగ్రీవ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని గోకుల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ మద్దతు తీర్మానాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉనికి కోల్పోతున్న కుల వృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలోని మొట్టమొదటిసారిగా యాదవుల ఆర్థిక అభ్యున్నతి కోసం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపారని తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని యాదవుల కోసం ఆత్మగౌరవ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అమల్లోనూ సమిచిత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, శ్రీకాంత్ గౌడ్, పార్టీ అధ్యక్షులు అఫ్జల్, యాదవ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై రాసిన పాటల సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గ గిరిజన నాయకులు.. జహీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొన్నింటి మణిక్ రావుపై రూపొందించిన పాటల సీడీని ఎమ్మెల్యే మణిక్ రావు, తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. కాగా ప్రత్యేక చొరవ చూపి విడుదల చేసిన ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్‌కు, నియోజకవర్గ గిరిజనులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప యాదవ్, బీఆర్ఎస్ కోహిర్ మండలాధ్యక్షుడు వాసు నాయక్, నాయకూలు నర్సింలు పటేల్, నియోజకవర్గ గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దు



నవతెలంగాణ-జిన్నారం

ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీలు చెబుతున్న మాయ మాటలను ప్రజలెవరూ నమ్మొద్దని పటాన్చెరువు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని జంగంపేట్, పెద్దమ్మ గూడెం జిన్నారం, నరిగూడెం, మంగంపేట్, ఉట్ల, దాది గూడెం, సోలక్పల్లి, రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండా శివనగర్, ఇమామ్ నగర్ అండూర్ పంచాయతీ పరిధిలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసమేనని.. 11 సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అంధకారంలో ఉంచారన్నారు. 1200 మంది ప్రాణాలు బలిగొని రాష్ట్రాన్ని ఇచ్చారని ఎద్దేవా చేశారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పదేండ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, జిన్నారం సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్ , నల్తూరు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అండగా నేనున్నా.. అధైర్యపడొద్దు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీ గుట్ట మీద సర్వే నెంబర్ 496లో 2007లో పట్టాలు పొంది ఇళ్ళు కట్టుకున్న పేద ప్రజల ఇండ్లను కూల్చి వేయడంతో.. నిరాశ్రయులైన వారిని బీఎస్పీ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సోమవారం పరామర్శించారు. 'అధైర్యపడకండి.. మీకు అండగా నేనున్నా' అని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ. 2007లో ప్రభుత్వం తమకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందని.. ఎన్నో ఏండ్ల నుంచి ఇక్కడే ఉంటున్నామని చెబుతున్నా వినకుండా అక్బర్ అతని అనుచరులు బెదిరించి భయ భ్రాంతులకి గురిచేస్తూ ఇళ్లను కూల్చివేశారని వాపోయారు. తమకి ఇల్లు లేక కుటుంబసభ్యులతో రోడ్డున పడ్డామని బోరున విలపించారు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పిన పట్టించుకోపోగా తిరిగి తమనే బెదిరిస్తున్నారని మధు దృష్టికి తీసుకెళ్లారు. నీలం మధు మాట్లాడుతూ.. వారందరికి అండగా తానునాన్నని.. ఏ ఆపద రాకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్ళు కట్టించి రెగ్యులరైజ్ చేయిస్తా అని భరోసానిచ్చారు.



కాంగ్రెస్‌లోకి జిన్నారం ఎంపీటీసీ



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామ బీఆర్ఎస్ ఎంపీటీసీ-1 కోరబోయిన లావణ్య నరేష్, పోచయ్య, బాల నరసమ్మ, శ్రీరంగవరం యాదమ్మ, ఎరవాలి అనసూయ, అశోక్, బీజేపీ నేత కోరబోయిన నర్సింలు, లలిత, గీత, పెద్దమ్మ గూడానికి చెందిన జిన్నారం వార్డు మెంబర్ మహేష్, మల్లేష్ బృందం వారి పార్టీలకు రాజీనామా చేసి పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వడ్డే కృష్ణ, ఎంపీటీసీ జానాబాయి, మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్, జిన్నారం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలన అధికారి

నవతెలంగాణ-అమీన్‌పూర్

పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు ఉండాలని ఎన్నికల పరిశీలన అధికారి, అడిషనల్ డీజీపీ దయాల్ గంగువార్ సంబంధిత అధికారులకు సూచించారు. అమీన్పూర్ పట్టణంలోని బీరంగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సదుపాయాలు భద్రత చర్యలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ఆయనతోపాటు అమీన్పూర్ సీఐ శ్రీనివాసులు రెడ్డి అధికారులు ఉన్నారు.



ఘనంగా శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్ పదో వార్షికోత్సవం వేడుకలను స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోదమయానంది, విశిష్ట అతిథిగా అతి చిన్న వయసులోనే ఎవరెస్ట్, సెవెన్ సమ్మిట్ అధిరోహించిన కుమారి పూర్ణ మలావత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు అత్యున్నతంగా ఎదగాలంటే చంచలత్వం అనవసరమైన కోరికలు ఈర్ష అహం వీడి ప్రవర్తన శైలితో ముందుకు సాగాలన్నారు. దాంతో ఎలాంటి లక్ష్యాలను అయినా సాధించవచ్చునన్నారు. అత్యున్నత విలువలు కలిగిన వ్యక్తిత్వం కలిగి ఉండాలన్నారు. అందుకు తగిన పద్ధతిలో విద్యార్థులు కృషి చేయాలన్నారు. పూర్ణ మలావత్ మాట్లాడుతూ.. ఏ విజయం అంత సునాసనంగా రాదని అందుకు అవసరమయ్యే ఓపిక, శ్రమ, పట్టుదల ఆత్మవిశ్వాసంతో కృషి చేసినట్లయితే ఎలాంటి లక్ష్యాలను అయినా సాధించ వచ్చునన్నారు. ఎవరెస్ట్ పర్వతం, సెవెన్ సమ్మిట్ అనుభవాలను విద్యా ర్థులతో పంచుకున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు గురువులను గౌర వించే విధంగా, విజయాలను సాధించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం, డైరెక్టర్లు రాజు సుధాకర్‌జోష్ భానుచందర్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వార్డు మెంబర్ మృతి

నవతెలంగాణ-మునిపల్లి



గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మల్లికార్జునపల్లి వార్డు మెంబర్ మృతి చెందాడు. ఈ ఘటన 65వ జాతీయ రహ దారి కంకోల్ టోల్ ప్లాజా వద్ద సోమవారం జరిగింది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం.. మునిపల్లి మండలం మల్లికార్జునపల్లి గ్రామ 4వ వార్డు మెంబర్ చాకలి రాజేందర్ (38).. తన పనుల నిమిత్తం బుదేరా చౌరస్తా నుంచి జహీరాబాద్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో కంకోల్ టోల్‌ప్లాజా హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని వాహనం రాజేందర్‌ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంట సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులు కలుగొద్దు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని అసెంబ్లీ ఎన్నికల అధికారి కార్యాలయంలో సోమవారం సెక్టోర్ ఆఫీసర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని 38 రూట్లలో పోల్ టీమ్స్ తమ కేటాయించిన ప్రాంతానికి సరైన సమయానికి వెళ్లాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ఆర్ఓకు కానీ పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

సోనియా గాంధీని మోసం చేసిన ఘనుడు కేసీఆర్



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రం ఇస్తే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని చెప్పి.. సోనియాగాంధీని మోసం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అందోల్ మండలంలోని అల్మాయిపేట, చందంపేట, సాయిబాన్ పేట్, మాసా నిపల్లి, కొండారెడ్డిపల్లి తండా, కొండారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అబద్దాల కోరు అని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా నిలబెట్టుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేవని, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, పెన్షన్లు ఇవేవీ ఇవ్వలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెం టీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. కాబట్టి ఈ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మనాభరెడ్డి, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్, ప్రవీణ్, మల్లేశం, శ్రీధర్, యశ్వంత్ గౌడ్, నరసింహారావు, అశోక్, కృష్ణ, శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఘన సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా విచ్చేసిన ప్రభాకర్‌రావుని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ పరిచయ కార్యక్రమంలో ప్రధాన న్యాయ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. న్యాయవాదులు లేని న్యాయవ్యవస్థ లేదని.. న్యాయ రథానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు రెండు చక్రాలన్నారు. బెంచ్ అండ్‌బార్‌ల మధ్య సమన్వయం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తి సుదర్శన్, సంఘ సభ్యులు మహేష్, కృష్ణ, బాల్రాజ్, మానిక్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, అరుణ కుమారి, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో కాటా శ్రీనివాస్ గౌడ్ రోడ్ షో



నవతెలంగాణ-పటాన్‌చెరు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీ బసవేశ్వర విగ్రహం నుంచి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ రోడ్ షో ప్రారంభించారు. శాంతినగర్, ఎంజి రోడ్ మీదుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథ కాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసీ జిల్లా అధ్య క్షులు, పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రావు, జిల్లా జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాజశే ఖర్, డీసీసీ కార్యదర్శి సామయ్య, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, జయమ్మ రాములు, శ్రీహరి, నాయకులు మక్బూల్, ఆసిఫ్ హర్షద్, యువరాజ్, సాయి ముదిరాజ్, జహంగీర్ ఉమర్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

బోజ్‌పూరి సెలబ్రిటీలకు ప్రవీణ్‌రెడ్డి ఘన స్వాగతం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఛట్ పూజల సందర్భంగా భోజ్‌పూరి సినీస్టార్ కేసరి లాల్ యాదవ్, సింగర్ అక్షర సింగ్‌లు సోమవారం హైదరాబాద్ నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి విమానాశ్రయంలో వారిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు గూడెం సంతోష్ రెడ్డి, సందీప్, దీననాథ్, దిగంబర్, సంజీవ్, ఆజాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

- **అన్ని మండల కేంద్రాల్లో సామాజిక భవనం**
- **రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు**



నవతెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గంలో విశ్వకర్మల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తారని, తాను ముందు నుంచి విశ్వక ర్మల సమస్యలను పరిష్కరిస్తున్నానని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో విశ్వక ర్మలకు సామాజిక భవనాన్ని నిర్మిస్తామని మిగతా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం తమ వంతు సాయం అందించాలని మీతో పాటు మీ పక్కింటి వారు కూడా కారు గుర్తుకు ఓటు వేయాలని కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. 50 సంవత్సరాల అభివృద్ధిని గజ్వేల్ నియోజకవర్గంలో చేయించి చూపిం చారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకుందామ న్నారు. విశ్వక ర్మలకు డబల్ బెడ్ రూములు, బీసీ బంధువు అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపునకు నియోజకవర్గ విశ్వకర్మ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, విశ్వకర్మ సంఘం నాయకులు స్వామిచారి, వెంకటచారి, వెంకటేష్‌చారి, విఠలాచారి, లక్ష్మీ నరసింహ చారి, నాగరాజుచారి, శ్రీనివాస్‌చారి, అరవిందచారి, డాక్టర్ పెంటాచారి, వాసవచారి, బాలరాజుచారి, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు మళ్లీ నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-నర్సాపూర్

కెసిఆర్ మాటలు మళ్లీ నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు సోమ వారం నర్సాపూర్‌లో నిర్వహించిన విజయభేరి సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఎ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలుపర చలేదన్నారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్ మాటలను మళ్లీ నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదిస్తే నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఇప్పటివరకు నర్సాపూర్ నియోజకవర్గాన్ని పాలించిన పాలకులు నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి అంతంత మాత్రమేనని అన్నారు .నర్సాపూర్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇప్పటివరకు నిర్మించ లేదన్నారు. నర్సాపూర్ లో పేరుకు మాత్రమే వంద పడకల ఆస్పత్రి తప్ప డాక్టర్లు మాత్రం ఉండరని విమర్శించారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గాన్ని సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఎంతోమందికి అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిరిసిల్ల జోన్‌లో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గాన్ని చార్మినార్ జోన్ లో కలిపే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజలు తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాయకులు ఆంజనేయులు గౌడ్, కరుణాకర్ రెడ్డి, పల్లే జయశ్రీ, రవీందర్ రెడ్డి, సువాసిని రెడ్డి ,శేష సాయి రెడ్డి, కమల ఫుల్ సింగ్, హంసి బాయి , మల్లేశం, సుదర్శన్ గౌడ్, నవీన్ గుప్తా, రిజ్వాన్, రామ గౌడ్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత కార్మికులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

దేశంలోనే కులవృతులను గౌరవించి, అన్ని వర్గాలకు అనుకూలంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. 60 ఏండ్లుగా ఏ ప్రభుత్వం పట్టించుకోని కల్లు గీత కార్మికులను గౌరవించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం తాలేల్మలో సోమవారం నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. సర్వాయి పాపన్న వారసులుగా.. తమ వర్గం అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్ వెంటే మేము ఉన్నామని ముక్త కంఠంతో చాటి చెప్తున్నారన్నారు. అనాదిగా కల్లు గీత కార్మికులకు మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్‌కు తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తమ సత్తా చాటాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి గౌడ్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, బిఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, గౌడ సంఘం జిల్లా నాయకులు లింగన్న గౌడ్, సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతున్న..

సీపీఐ[ఎం]ను గెలిపించాలి

- **పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నాయకులు**
- **నియోజకవర్గంలో విస్తృత ప్రచారం**





నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మిక హక్కులను మరిచి యాజమాన్యాల సేవలో తరించే అభ్యర్థులను ఓడించాలని.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ అఖిల భారత నాయకులు సాయి బాబా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు మండలంలోని లక్డారం గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధి కోసం సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటేసి మల్లికార్జున్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. ప్రజలకిచ్చిన హామీలను అమ లు చేయవన్నారు. కాబట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థి జే మల్లికార్జున్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, నాగ ప్రసాద్, ఏడుకొండలు ,మల్లేష్, లకన్ , వెంకట్, బిలాల్, విట్టల్, శంకర్, శ్రీనివాస్, బీరప్ప, సోమన్న పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారంలో సీపీఐ(ఎం) మేనిఫెస్టోను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్నారు. వారి విధానాల్లో ఏ మార్పు లేదని, స్వచ్ఛమైన పాలన, సమగ్రాభివృద్ధి కోసం సీపీఐ(ఎం)కే ఓటు వేయాలన్నారు. నిత్యం కార్మిక, ప్రజా సమస్యలపై పోరాడుతున్న మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్లో సోమవారం పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్ర, సాయిలు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ మల్లికార్జున్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పారిశ్రామిక వార్డులో సీపీఐ (ఎం), సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత, బోనస్ మరియు ఇతర అవసరాలను తీర్చిందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, బాబురావు, కార్మికులు, తిరుపతి, వసంతరావు, నరేష్, శ్రీధర్, కృష్ణ, బసవరాజ్, శ్రీనివాస్, సత్తిరాజు, కిరణ్ సింగ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





నేడు జిన్నారంలో విస్తృత ప్రచారం..

నవతెలంగాణ-జిన్నారం

మల్లికార్జున్‌కు మద్దతుగా మండల పరిధిలోని జిన్నారం, జంగంపేట, మంగంపేట, ఊట్ల, సోలక్పల్లి, దాదిగూడెం, రాళ్లకత్వ శివనగం, రాళ్లకత్వతాండా, అండూరు, మిజాజి గూడెం, ఇమామ్ నగర్, కొడకంచి మాదారం, గడ్డపోతారం, వావిలాల, లక్ష్మీపతిగూడెం, చౌదరిగూడెం గ్రామాల్లో నేడు(మంగళవారం) సీపీఐ(ఎం) శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించ నునట్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నరసింహ తెలిపారు. ముం దుగా గడ్డపోతారం గ్రామం నుంచి భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కాగా మండలంలో మల్లికార్జున్‌ను గెలిపించాలంటూ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలతో ప్రచారం చేపట్టారు.

సంక్షేమ పథకాలకు కేరాఫ్ బీఆర్ఎస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కేరాఫ్‌గా నిలిచిన బీఆర్ఎస్‌ని మరోసారి గెలిపించాలని సర్పంచ్ లావుడి యా స్వరూప అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో సర్పంచ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను అందిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పేదలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

సతీష్‌కుమార్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



సతీష్ కుమార్‌ను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చేసుకోవచ్చని వంగ రామయ్య పల్లి గ్రామంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి, ఎంపీపీ లకావత్ మానస అన్నారు. గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ మేనిఫెస్టోను ప్రజలందరికీ వివరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా చేపట్టారన్నారు.

పల్లా విజయం కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల



జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం సోమవారం చేర్యాల పట్టణంలోని 8, 10 వార్డు లలో వార్డుల ఇన్చార్జులు ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ కందుకూరి సిద్ధి లింగం గుప్తా, మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య,తాడెం కృష్ణమూర్తి, పచ్చిమడ్ల మానస పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డి మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే పథకాల గురించి వివరిస్తూ చేతి గుర్తుకు ఓటెయ్యాలన్నారు. ఎన్నికల సమయంలో స్థానికేతరులు వచ్చి హడావిడి చేస్తారని, తర్వాత వారు కనిపించరని అభ్యర్థి నర్సారెడ్డి ఇక్కడే పుట్టి పెరిగి మీ మధ్య ఉంటారని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా క్షణాల్లో మీ ముందుకు వచ్చి వాటి పరిష్కరిస్తారన్నారు. పాములపర్తి సర్పంచ్ తిరుమలరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు యాదగిరి, నాయకులు నాగిరెడ్డి, మోయిన్, నర్సింలు, క్రాంతి, చంద్రం, రాజయ్యస్వామి, నాగరాజు తదితరులున్నారు.

బీఆర్ఎస్ పాలనలో యువతకు అన్యాయం

నవతెలంగాణ-బెజ్జంకి



పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ఉన్నత విద్యనభ్యసించిన యువతకు అన్యాయమే జరిగిందని కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపకుడు కత్తి రమేశ్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కత్తి రమేశ్ మాట్లాడారు. కుటుంబంలో ఒక యువకుడు ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తే ఆ కుటుంబ సభ్యులు ప్రభుత్వ పథకాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నాయకులు మానాల రవి, లింగాల శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

దామోదర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ జోగిపేట

అందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజానర్సింహను భారీ మెజారిటీ తో గెలిపించాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్ కోరారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ నియంత, అవినీతి పాలన పారదోలాలనే లక్ష్యం తో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ప్రకటించి వారి గెలుపు కోసం కృషి చేస్తుందని తెలిపారు. కాళేశ్వరం కుంభకోణం, నిరుద్యోగుల ఆత్మహత్య పేపర్ లీకేజీ ల తో రాష్ట్రం ఆగం అయింది అని అన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన కు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైయిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ



అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య అంబేద్కర్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు దుబ్బ రాము, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి వాళ్లం దాసు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి వెంటే ప్రజలు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అభివృద్ధి వెంటే ప్రజలు ఉంటారని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి వెంకటాపూర్ గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వికాస్ గౌడ్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి సుడా చైర్మన్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అవాస్తవ ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలు గమనిస్తున్నారని ప్రజలే వారికి బుద్ధి చెప్తారన్నారు. ఎంపీపీ శ్రీదేవి రామచంద్ర రావు, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, వైస్ ఎంపీపీ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య



సర్పంచ్ లక్ష్మి మల్లయ్య, ఎంపిటిసి ఎర్ర ఎల్లం, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, మాజీ సర్పంచులు ముత్యాల దేవేందర్, రాజ్ మహమ్మద్, నాయకులు కోటగిరి ప్రభాకర్, దబ్బేట మహేష్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కొత్త మంజులత

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక అభివృద్ధి ప్రజా సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని ,మూడోసారి బీఆర్ఎస్ దే అధికారం లోకి రావడం పక్క అని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కొత్త మంజులత అన్నారు. దుబ్బాక మండలంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి,తిమ్మాపూర్, పద్మనాభుని పల్లి, మర్రికుంట, హబ్సి పూర్ గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు.అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ లవి మాయ మాటలేనని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. పెద్ద గుండవెల్లి గ్రామంలో తమను ఆశీర్వదించడానికి వచ్చిన నాయకులకు



కార్యకర్తలకు ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు పెద్ద గుండవెల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ దుబ్బాక ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దగుండవెల్లి సద్ది రాజిరెడ్డి, గ్రామ సర్పంచులు కంఠ కొయ్య పర్శరాములు, తీగల మంజుల, అస్క శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు,గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

చక్రన్న రైతు భరోసా



నవ తెలంగాణ-సిద్దిపేట

చక్రన్న రైతు భరోసా పేరిట చిన్న, సన్నకార రైతులకు పెట్టుబడి సాయం, ప్రమాద భీమా, పాడి పరిశ్రమ రైతులకు భరోసా నింపేలా పశుసంరక్షణ భీమా సౌకర్యం తనను గెలిపిస్తే కల్పిస్తానని సిద్దిపేట బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలతో పాటు పట్టణంలో తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రజాకార్ల పాలనలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబానికి లక్ష రూపాయల నగదు 4 విడతల వారిగా, రూ.25 వేల లోపు పంట ఋణం ఉన్న వారికి పూర్తిగా ఋణమాఫీ విడతల వారిగా చేస్తానని, గతంలో ఇచ్చిన విధంగా గౌడ భీమా తరహాలో అన్ని కుల వృత్తుల వారికి ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజుల పట్ల అసత్య ఆరోపణలు తగదు

నవతెలంగాణ-కొల్చారం



ముదిరాజుల పట్ల అసత్య ఆరోపణలు చేయడం తగదని మండల కేంద్రం కొల్చారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆశన్నగారి అంజయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముదిరాజులు ఏకతాటిపై లేరని కొందరు అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ముదిరాజ్ కులస్తులందరం ఒకే తాటిపై ఉన్నామని కొందరు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని ఎవరు నమ్మవద్దని తెలిపారు. ఇటీవల కొందరు నాయకులు కొంత మందితో కలిసి సునీత లక్ష్మారెడ్డి ని కలిసి తాము పార్టీ మారుతున్నట్టు చేసిన మాట అవాస్తవమని తెలిపారు. కొల్చారంలో 10-20 మంది మినహా మిగిలిన వారందరూ బిజెపి బలపరిచిన అభ్యర్థి మురళి యాదవ్‌కు మద్దతు ప్రకటించామన్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆశన్న గారి అంజయ్య, గౌరవ అధ్యక్షులు నేరెళ్ల చంద్రయ్య, కోశాధికారి శేఖర్, జట్టబోయిన రాజు, సారా సుదర్శన్, ప్రాథమిక పాఠశాల చైర్మన్ నాగరాజ్, పిల్లి కృష్ణ, యాదగిరి, ఆంజనేయులు తదితరులు అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాస్వామ్య పరిపాలన ఓటు చాలా విలువైనదని గుండారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామంచ రవీందర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఓటు ఆంగ్ల అక్షరాలతో కూర్చుని ప్రజలకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు గిరిబాబు, తిరుపతి గ్రామస్తులు హాజరయ్యారు.

మెజార్టీతో మంత్రిని గెలిపించుకుందాం

నవతెలంగాణ-సిద్దిపేట



మంత్రి హరీశ్‌రావును 1.50 లక్షల మెజారిటీతో గెలిపించే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు 41వార్డ్ కౌన్సిలర్ సాయన్నగారి సుందర్ తెలిపారు. సోమవారం పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ, పార్టీ ప్రవేశపెట్టే పథకాలను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పత్తి విత్తనంలో రారాజు వేద

నవతెలంగాణ-గజ్వేల్



మండల పరిధిలోని బయ్యారం గ్రామంలో సోమవారం రైతు తుమ్మ రాజిరెడ్డి పత్తి చేనులో వేద డా.చంద్ర గోల్డ్ పతి విత్తనం మెదక్ జిల్లా ఫర్టిలైజర్ షాపుల యజమానుల 100 మంది, రైతులు 200 మంది సందర్శించారు. ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి వేద పత్తి విత్తనం వాడుతు న్నామన్నారు. గులాబీ పురుగును తట్టుకుం టుందని, అధిక దిగుబడులు వస్తాయన్నారు. చేను ఎపుగా పెరిగి పెద్ద పెద్ద కాయలు వస్తాయన్నారు. మేనేజర్ మనోహర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నరెంద్ర, రాకేష్, గోలి సంతోష్ కుమార్, వంశీ తదితరులున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు విజయం కోసం ఆ పార్టీ నాయకులు సోమవారం శేరిపల్లిలో కర పత్రాలతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీల గురించి వివరించారు. మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్, తాళ్ల కృష్ణ గౌడ్, గజవెల్లి లక్ష్మీ నరసింహులు, తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, నర్సింలు రాయిని మహేందర్, బాలకృష్ణ గౌడ్, పసులోటి శ్రీనివాస్, పసులోటి మోతిలాల్, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, సాయిలు, అశోక్ గౌడ్ లు పాల్గొన్నారు.



మృతురాలికి ఎమ్మెల్యే నివాళ్లు

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని దొంగ బాన్సువాడ గ్రామానికి చెందిన ముత్యాల సిద్దవ్వ సోమ వారం మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే, నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి మృతురాలికి సోమవారం నివాళ్లర్పి ంచారు. మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ సాయిలు, నాయకులు మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగన్నాథ్‌పూర్‌లో సంజీవరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్‌లు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. అనంతరం జగనాథ్‌పూర్ నుంచి మల్లికార్జున్ పటేల్ అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే నాగపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నుండి పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్ర మంలో శివరాథోడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మండల మాజీ అధ్యక్షులు జీవుల నాయ ఎక్, సర్దార్, కిషన్‌నాయక్,అమృత్ తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌లో ఇంటింటా ప్రచారం

నారాయణఖేడ్ టౌన్‌లోని శాస్త్రినగర్‌లో పట్లోళ్ల అనుపమ రెడ్డి, సంధ్యారెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపల్ పరిధిలోని బీరప్పబస్తీలో నివాసముంటున్న పాపయ్య(35) విద్యుద్ఘాతంతో ఆదివారం మృతి చెందాడు. అతనిది పేద కుటుంబం కావడంతో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరె డ్డిగారి అనిల్ కుమార్‌రెడ్డి స్పందించి.. మృతుని అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు.



ఆనంద్ కృష్ణారెడ్డి సాయం..

మృతుడి కుటుంబానికి ఆనంద్ కృష్ణారెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లోకి..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని బీఎస్పీ కార్యకర్తలు సోమవారం భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ కండువా కప్పి ఆహ్వానించారు.

కందిలో చింతా ప్రభాకర్ ప్రచారం



నవతెలంగాణ-కంది

మండలంలోని ఉత్తర్‌పల్లి, మక్తల్లురు, కాశీపూర్, కలివేముల, చేర్లగుడెము తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, మండలాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధ్బంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని.. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీకొండల్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ నందకిషోర్, ఆత్మ కమిటీ చైర్మెన్ క్రిష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ చిల్వర్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఖాజా ఖాన్, బీఆర్ఎస్ నాయకులు రామ్‌రెడ్డి, శంకర్‌గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మరోమారు ఆదరించండి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోమారు ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయ్ పాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మనూర్ మండలంలోని ఎల్గోయి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో మునిపెన్నడూ జరగని అభివృద్ధి.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ మోహన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు విఠల్ రావు, జెడ్పీటీసీ తనయులు నాగేందర్, పార్టీ సీనియర్ నాయకులు మారుతి రెడ్డి, మోహన్ రెడ్డి, నిజ్యనంద రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సమ్మీ, గుండన్న, సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత సంక్షేమం



నవతెలంగాణ-న్యాల్కల్

నియోజకవర్గంలో ఇప్పటికే చాలా అభివృద్ధి జరిగిందని.. మరోమారు బీఆర్ఎస్‌కు పట్టం కడితే మరింత అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. మండలంలో హద్నూర్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే.. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, పార్టీ నాయకులు రాజ్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉప సర్పంచ్ షబ్బీర్ ఖాన్, మునీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ విందుకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి శంకర్ సోదరి వివాహం ఆదివారం స్థానిక శుభం కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి స్థానిక శాసనసభ్యులు మాణికరావు, టీఎస్ ఐడీసీ చైర్మెన్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అశోక్ అప్పారావు, వస్త్ర వ్యాపార సంఘం జిల్లా నాయకులు అల్లాడి వీరేశం గుప్తా, జర్నలిస్టు సంఘాల నాయకులతోపాటు వివిధ వైద్యశాల నిర్వాహకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



ఛట్ పూజల్లో పాల్గొన్న వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలో బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఛట్ పూజలు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. పోచమ్మ బస్తీలోని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అఖండ విజయం సాధించాలని సూర్య భగవానుడిని కోరుకున్నట్టు చంద్రారెడ్డి తెలిపారు. అనంతరం నిర్వాహకులు చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, వి.వరప్రసాద్ రెడ్డి, దిననాధ్, జె.జె సింగ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, లక్కన్, అఖిలేష్, శ్రీరామ్ తివారీ, మాఅంబి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

బాలసదనం నుంచి బాలిక అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన అల్లిగొండ రాజు కూతురు సంజన(తొమ్మిదేండ్లు).. హనుమాన్‌నగర్ సమీపంలో బిక్షాటన చేస్తుండగా చైల్డ్‌లైన్ ఉద్యోగి స్రవంతి చూసి ఈనెల 13న బాలసదనంలో చేర్పించింది. అయితే ఈనెల ఈనెల 17న ఉదయం 5.30 గంటలకు గేటు దూకి ఆ అమ్మాయి పారిపోయింది. వివిధ చోట్ల వెతికి.. అమ్మాయి తండ్రిని ఫోన్ ద్వారా కనుకున్నప్పటికీ ఎలాంటి సమాచారం దొరకకపోవడంతో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్తుల నీరజ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరైనా అమ్మాయిని గుర్తిస్తే.. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు 08455-276333, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కు 8712656718 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.



అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో తమ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్‌తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మహం కాళి శుభాష్ గుప్తా, అల్లాడి నరసింహులు, మహమ్మద్ తంజీం, లావణ్య చం దు కౌన్సిలర్, వార్డ్‌ల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ నియోజ కరవర్గంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్ అన్నారు. ఈ మేరకు సోమవారం నారాయణఖేడ్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపల్‌ను భూపాల్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోర్సుల తొలగింపుతో రోడ్డెక్కిన విద్యార్థులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్(బి) పీజీ కళాశాలలో కోర్సుల తొలగింపును నిరసిస్తూ విద్యార్థులు సోమవారం రోడ్డెకా కరు. మిర్జాపూర్(బి) ప్రధాన రహ దారిపై బైటాయించి అధికారుల నిర్ణయ ాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ విషయం తెల్సుకున్న హద్నూర్ ఎస్సై రామ నాయుడు ఘటనా స్థలానికి వెళ్లి.. విద్యార్థులను శాంతింప జేశారు. అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. మిర్జాపూర్ (బి) పీజీ కాలేజ్ విద్యార్థులు ఎన్ కిరణ్, శివకుమార్, నరసింహులు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తొగర్‌పల్లిలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు సందగళ్ల సునీల్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పదేండ్లు గడుస్తున్నా.. ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా ప్రవేశ పెట్టలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి.. సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్, ప్రదీప్, ప్రశాంత్, అభిలాష్, సుధీర్ గ్రామ యువ నాయకులు పాల్గొన్నారు.

నేడు రాయికోడ్‌లో ఎమ్మెల్యే ప్రచారం

నవతెలంగాణ-రాయికోడ్

అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ నేడు (మంగళవారం) రాయికోడ్ మండలంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి కొల్లూరు శంకర్‌లు తెలిపారు. దౌల్తాబాద్, సిరూర్, మాదాపూర్, మహబత్‌పూర్, షాపూం, పాంపాడ్‌తో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించనున్నారు. కాబట్టి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.